Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 16 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 04 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి

పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్


తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం



తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు

దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా

200 టీఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్

వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు

జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు

సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత

మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం

కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు

కుప్పం: తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు.

## ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా

13మందిని బెంగళూరులో అరెస్ట్ చేసిన విశాఖ పోలీసులు



విశాఖపట్నం:ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా గుట్టును విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న 13మందిని గురువారం నాడు బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 57 మొబైల్ ఫోన్లు,137 బ్యాంకు పాస్ పుస్తకాలు, 11 ల్యాప్ ట్యాప్‌లతోపాటు 132 ఏటీఎం కార్డులు, 4 సీసీ కెమెరాలు, కౌంటింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, బిహార్, ఛత్తీస్‌గఢ్‌లకు చెందిన వారు ఉన్నారని సైబర్ క్రైమ్ పోలీసులు వివరించారు. విశాఖపట్నం వాసి రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ చేపట్టారు. నగదు అవసరం ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని.. వారి బ్యాంకు ఖాతాలను ఈ బెట్టింగ్ ముఠా సేకరించినట్లు విచారణలో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది.

## సింగయ్య మృతిపై ఇంత రాజకీయమా?

చనిపోయిన వ్యక్తిని కుక్కతో పోలుస్తారా: శైలజానాథ్



అమరావతి: సింగయ్య మృతిపై అనుమానం ఉందని ఆయన భార్యే చెప్పిందని వైఎస్ఆర్ సిపి మాజీ మంత్రి శైలజానాథ్ తెలిపారు. దళితుడు సింగయ్యను కుక్కతో పోల్చడం దారుణమని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడుపై శైలజానాథ్ మండిపడ్డారు. వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిజం చెప్పినందుకు మంత్రి నారా లోకేష్ మనుషులు బెదిరించారని ఆమె చెప్పిందని తెలియజేశారు. ఇంతకన్నా దారుణమై రాజకీయం ఇంకేమైనా ఉంటుందా? అని నిలదీశారు. వికృత రాజకీయాలు చేయడం చంద్రబాబు నాయుడుకే చెల్లిందని విమర్శించారు. సింగయ్య భార్య ఆరోపణలపై లోకేష్ నోరు ఎందుకు మెదపడం లేదు అని శైలజానాథ్ ప్రశ్నించారు.



2లో..

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు

జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఇప్పటికే ఉంది

హోంమంత్రి వంగలపూడి అనిత



2లో..

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

అండగా ఉంటామని హామీ

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం



రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం



2లో..

ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...

పార్లమెంటులో ప్రసంగం

భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ

రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన

ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు



## ప్రారంభమైన అమర్‌నాథ్ యాత్ర కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

శ్రీనగర్: కశ్మీర్ హిమాలయ పర్వతాల్లో మంచులింగం రూపంలో కొలువైన శివుడ్ని భక్తులు దర్శించుకునేందుకు కట్టుదిట్టమైన భద్రత మధ్య అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. యాత్ర మార్గాల్లో గగనతలంపై నుంచి కూడా పర్యవేక్షణ సాగుతోంది. 38 రోజుల పాటు సాగే ఈ యాత్ర ఆగస్టు 9 నాటికి పూర్తవుతుంది.3880 మీటర్ల ఎత్తులో ఉండే గుహలో ఉన్న ఈ క్షేత్రానికి గురువారం మొదటి బ్యాచ్ భక్తులు బల్తాల్, నున్‌వాన్ శిబిరాల నుంచి బయలుదేరారు.

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ

వాదనలు విని విచారణను నేటికి వాయిదా వేసిన హైకోర్టు



2లో..

## పైరసీపై కఠిన చర్యలు

ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు

సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి కృషి

ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు



2లో..

చిత్రాల పైరసీతో భారీ బిజినెస్

కేటుగాడిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం



న్యూఢిల్లీ: భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్–ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్–ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు.

'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదాయాలు, వైవిధ్యం, ఇంకా ఘనా – భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని

మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సంద

ర్శించడం ఇదే ప్రథమం.

## ఉగ్రలింకులపై లోతుగా దర్యాప్తు



విజయనగరం: జగన్‌కు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పిస్తున్నా తనకు జెడ్ ప్లస్ పద్ధతి కల్పించాలని అడగటం దారుణమని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌ను మించిన దగాకోరు ఈ దేశంలో ఎవరూ లేరని.. ఆయన పక్కనున్న సత్తిబాబు ఇంకా పెద్ద దగాకోరంటూ హోంమంత్రి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయనగరం, అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఉగ్ర లింకులు బయటపడటంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ రెండు జిల్లాల్లో ఉగ్రలింకులు బయటపడటానికి గత ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని ఆరోపించారు. ఉగ్ర లింకుల కేసులో అరెస్ట్ అయిన సిరాజ్ తండ్రి పోలీస్ శాఖలో ఉండటం వల్ల దర్యాప్తు మరింత లోతుగా జరుగుతోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా గంజాయి నియంత్రణపై సమీక్షా సమావేశం జరిపిన ఆధారాలు లేవన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం గంజాయి పండించే రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి కలిగించేలా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.

రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు నేపథ్యంలో పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణను ముమ్మరం చేశాయి. అరెస్ట్ అయిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిక్ భార్య సైరా బాను, మహమ్మద్ అలీ భార్య షమీమ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని విచారించారు. అలాగే ఉగ్రవాది మహమ్మద్ అలీ వరుసకు సోదరుడు మహబూబ్ బాషా బావమరిది జమాల్‌నూ కాప్స్ అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం ఉగ్రవాదుల భార్యలను పోలీసులు రాయచోటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపర్చారు. ఇరువురికీ 14 రోజులు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో వారిని పోలీసులు రాయచోటి సబ్‌జైలుకు తరలించారు.

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ



### అండగా ఉంటామని హామీ

అమరావతి:వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ కలిశారు. గురువారం తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లిన వంశీ.. కష్ట కాలంలో తనకు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ ఆరోగ్య స్థితి గురించి వైఎస్ జగన్ ఆరా తీశారు. ఎప్పుడూ అండగా ఉంటామని జగన్ భరోసా ఇచ్చారు. వల్లభనేని వంశీ వెంట ఆయన సతీమణి పంకజశ్రీ కూడా ఉన్నారు. వల్లభనేని వంశీపై మొత్తం 11 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. కోర్డు రిమాండ్ విధించడంతో.. విజయవాడ సబ్ జైలులో 137 రోజులుగా రిమాండ్ ఖాదీగా ఉన్నారు. జైల్లో

ఉన్న సమయంలోనే వంశీ అనారోగ్యం బారిన పడ్డారు. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట దక్కడంతో.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. బుధవారం ఉదయం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన సతీమణి పంకజశ్రీ ఎమోషనల్ అయ్యారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

### చికిత్స కోసం యశోదాలో చేరిక

హైదరాబాద్:బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

## పైరసీపై కఠిన చర్యలు

హైదరాబాద్: సినీ పరిశ్రమలో పైరసీని అరిక్టటెందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. గురువారం ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫ్‌డీసీ బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్టీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు.

# తాను ముందునుంచీ ప్రజల మనిషినే





హైదరాబాద్: తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు.

నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకో వచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమ య్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు.

## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

### ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్–బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్‌ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ూఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో–ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ

కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

## గ్రూప్‌వన్‌లో అవకతవకలపై పిటిషన్లు

**హైదరాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు.

వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

### టీచర్ ప్రమోషన్ల గిరష్ట వయోపరిమితి పెంపు

హైదరాబాద్: అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.

## నైజీరియిన్‌ను పట్టుకుని మత్తు పదార్థాల స్వాధీనం

హైదరాబాద్: మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా ఆసిఫ్‌నగర్ లో భారీగా మత్తు పదార్థాలు బయటపడ్డాయి. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు నైజీరియన్‌ను వెంబడించి పట్టుకుని అరెస్ట్ చేశారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి పోలీసులు వెంబండించారు. ఆసిఫ్ నగర్ లోనీ ఓ అపార్ట్‌మెంట్ లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఎస్ఓటీ పోలీసులు ఆసిఫ్ నగర్ లోని ఓ ప్లాట్ లో సోదాలు నిర్వహించిన పోలీసులు మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దొరికిన మత్తు పదార్థాలను టెస్టింగ్ కు తరలించారు. మారేడుపల్లి, ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఇద్దరిపై పలు కేసులు నమోదయ్యాయి. కేటుగాళ్లు కోర్టుకు హాజరవకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ప్రభుత్వ బ్యాంకుల షేర్లకు గిరాకీ!

**ఆర్‌బీఐ వరుస రేట్ల కోత నేపథ్యం**

**నెల రోజుల్లో 14% వరకు రాణింపు**




దిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) షేర్ల వైపు మదుపర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. నెల రోజుల కాలంలో ఇవి 14 శాతం వరకు రాణించడం ఇందుకు నిదర్శనం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వరసగా కీలక రేట్లను తగ్గించడం, సర్దుబాటు విధాన వైఖరికి మారడంతో ఈ షేర్లకు గిరాకీ పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలోని 12 సంస్థల్లో 3 సంస్థలు- బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), కెనరా బ్యాంక్‌లు రెండంకెల ప్రతిఫలాన్ని పంచాయి. ఈ మూడు బ్యాంకుల షేర్లు దాదాపు నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీకి తగ్గట్లుగా పనితీరును కనబర్చాయి.. ఈ సూచీ నెల రోజుల కాలంలో 13 శాతం పెరిగింది. మరోవైపు ఇదే సమయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 6%, ఇండియన్ బ్యాంక్ 7%, పీఎన్‌బీ 9%, యూనియన్ బ్యాంక్ 6 శాతం చొప్పున పెరిగాయి. ఎన్‌ఎస్‌ఈ ప్రామాణిక సూచీ అయిన నిఫ్టీ-50 ప్రదర్శనతో (3%) పోలిస్తే ఇవి మెరుగ్గానే రాణించాయి.

నెల రోజుల కాలంలో పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ (పీఎస్‌బీ), యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబీ) 32 శాతం వరకు డీలాపడ్డాయి.

ఏడాదికాలంలో నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 6 శాతం నష్టపోగా... ఇదే సమయంలో నిఫ్టీ- 50 సూచీ 7 శాతం లాభాన్ని పంచింది.

గత 12 నెలల కాలంలో ఎస్‌బీఐ (6%), ఇండియన్ బ్యాంక్ (10%) షేర్లు మినహా మిగతా పీఎస్‌బీల షేర్లు నష్టాల వైపే ఉన్నాయి. 54 శాతం వరకు డీలాపడ్డాయి. అత్యధికంగా పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, ఐఓబీ, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.

**ఇదీ ఓ కారణమే..**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధింపుల నేపథ్యంలో అంతర్జాతీయ అనిశ్చితులు నెలకొనడంతో.. దేశీయ పరిస్థితులపై ఆధారపడే రంగాల కంపెనీల షేర్లపై మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు.. కొన్ని రోజులుగా ఆ షేర్లు కనబరుస్తున్న పనితీరు ఆధారంగా అర్థం చేసుకోవచ్చు. అయితే ఎంపిక ఆధారంగానే పీఎస్‌బీ షేర్లలో కొనుగోళ్లు కనిపిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.



## మార్కెట్లోకి నియో ఆహార్ ఉత్పత్తులు

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న టియోనాట్ నియోకేర్ మార్కెట్లోకి నియో ఆహార్ పేరుతో మార్కెట్లోకి సరికొత్త పోషకాహార ఉత్పత్తులను తీసుకువచ్చింది. ఈ ఉత్పత్తులను సినీ నటుడు తనికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుచికి పోషక విలువలను జత చేయటంతో పాటు ఈ తరానికి తగ్గట్టుగా ఐదు నిమిషాల్లోనే ఆహారాన్ని సిద్ధం చేయటం నియో ఆహార్ ఉత్పత్తుల ప్రత్యేకత అని అన్నారు. సాంప్రదాయ రుచులతో పాటు ఆరోగ్యకరమైన పోషక విలువలను నియో ఆహార్ ఉత్పత్తులు కలిగి ఉంటాయని టియోనాట్ నియోకేర్ ఎండీ సత్య ప్రసాద్ తెలిపారు. ఫోర్టిఫైడ్ దాల్ మిక్స్, ఫోర్టిఫైడ్ వడ మిక్స్, ఫోర్టిఫైడ్ చోలే మిక్స్ వంటి పలు రకాలైన ఉత్పత్తులు నియో ఆహార్ ద్వారా అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకుడు వీఎన్ ఆదిత్య, మాజీ ఆర్‌టీఐ కమిషనర్ పి విజయ్ బాబు, మోడ్రన్ ఫుడ్ ఇండస్ట్రీస్ మాజీ సీఎండీ ఎంఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహజవాయువు ప్రతికూలం



పసిడి జూన్ కాంట్రాక్టుకు ఈవారం రూ.98,349 వద్ద స్టాప్‌లాస్‌ను పెట్టుకొని లాంగ్ పొజిషన్లను కొనసాగించడం మంచి వ్యూహమే అవుతుంది. రూ.98,349 కంటే కిందకు వస్తేనే షార్ట్ పొజిషన్ల వైపు మొగ్గు చూపాలి.

పసిడి జూన్ కాంట్రాక్టుకు ఈవారం రూ.98,349 వద్ద స్టాప్‌లాస్‌ను పెట్టుకొని లాంగ్ పొజిషన్లను కొనసాగించడం మంచి వ్యూహమే అవుతుంది. రూ.93,349 కంటే కిందకు వస్తేనే షార్ట్ పొజిషన్ల వైపు మొగ్గు చూపాలి.

వెండి మే కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.98,785 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.108,570బీ రూ.1,00,175 వరకు పెరిగే అవకాశం ఉంటుది. ఒకవేళ కిందకు వస్తే రూ.98,395 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.98,790బీ రూ.98,005 వరకు దిద్దుబాటు అవుతుందని అనుకోవచ్చు.

## ప్రాథమిక లోహాలు



రాగి ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.1022.55 కంటే పైన చలిస్తే రూ.1029.95బీ రూ.871.45 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ.833.65 కంటే కిందకు వస్తే రూ.1022.15బీ రూ.1014.75 వరకు దిగిరావచ్చు.

సీసం ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం కిందకు వస్తే రూ.175.85 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.174.60బీ రూ.173 వరకు దిగివచ్చే అవకాశం ఉంటుంది. రూ.178.70 కంటే పైకి వెళ్తే రూ.180.85బీ రూ.183.35 వరకు పెరుగుతుందని భావించవచ్చు.

జింక్ ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం రూ.243.45 కంటే కిందకు వస్తే రూ.239.45బీ రూ.233.85కు దిగిరావచ్చు. అదేవిధంగా రూ.252.75 కంటే ఎగువకు వెళ్తే రూ.258.35బీ రూ.262.25 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

అల్యూమినియం ఏప్రిల్ కాంట్రాక్టు ఈవారం సానుకూల ధోరణిలో చలిస్తే రూ.234.85 వద్ద నిరోధం ఎదురుకావచ్చు. ఈ స్థాయిని అధిగమిస్తే రూ.239.05బీ రూ.241.75 వరకు పెరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ రూ.228.05 స్థాయిని కోల్పోయి కిందకు వస్తే.. రూ.225.05బీ రూ.221.90 వరకు దిద్దుబాటు అవుతుందని భావించవచ్చు.

## ఇంధన రంగం




ముడి చమురు మే కాంట్రాక్టు ఈవారం రూ.5,260 కంటే కిందకు వస్తే రూ.5,041బీ రూ.4,921 వరకు దిగిరావచ్చు. ఒకవేళ రూ.5,599 కంటే పైన కదలాడితే రూ.5,719బీ రూ.5,938 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

సహజవాయువు మే కాంట్రాక్టు ఈవారం రూ.315.15 కంటే ఎగువన ముగియకుంటే ప్రతికూల ధోరణి కొనసాగుతుందని భావించవచ్చు. అయితే రూ.279.85 వద్ద మద్దతు లభించవచ్చు. ఈ స్థాయిని కోల్పోతే రూ.266.25బీ రూ.244.65 వరకు దిగిరావచ్చు.

## వ్యవసాయ ఉత్పత్తులు



పసుపు మే కాంట్రాక్టుకు ఈవారం సానుకూల ధోరణి కొనసాగే అవకాశం ఉంది. అయితే రూ.14,646 దిగువన స్టాప్‌లాస్‌ను పరిగణించాలి. ఈ స్థాయి కంటే కిందకు వస్తే రూ.13,853బీ రూ.13,456కు దిగి వచ్చే అవకాశం ఉండటమే ఇందుకు కారణం. పత్తి క్యాండీ మే కాంట్రాక్టు ఈవారం రూ.54,616 కంటే కిందకు వస్తే రూ.54,203బీ రూ.53,996 వరకు దిగిరావచ్చు. ఒకవేళ రూ.55,236 కంటే పైకి వెళ్తే రూ.55,443బీ రూ.55,856 వరకు పెరిగే అవకాశం ఉంటుంది.

# సూచీలు మరింత ముందుకే!

**అమెరికా టారిఫ్ ఆందోళనల తగ్గుముఖం నేపథ్యం**

**నిఫ్టీకి 24,500 పాయింట్ల వద్ద నిరోధం**

**బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించే అవకాశం**

**విశ్లేషకుల అంచనాలు**



అమెరికా టారిఫ్‌ల ఆందోళనల ప్రభావం తగ్గుముఖం పట్టడంతో ఈవారం కూడా మన స్టాక్ మార్కెట్‌కు లాభాలు కొనసాగొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. జనవరి- మార్చి త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీలు విడుదల చేసే ఫలితాల ప్రభావం ఆయా షేర్లపై ఉండొచ్చు. ఎగుమతులపై ఎక్కువగా ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ కానందువల్ల యూఎస్ టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండదని చెబుతున్నప్పటికీ.. జీడీపీ వృద్ధి నెమ్మదించడంపై మదుపర్లలో ఆందోళన నెలకొంది. ఈ ప్రభావం మున్ముందు మార్కెట్ సెంటిమెంటుపై ప్రభావం చూపించవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక నిఫ్టీ 50 కీలక నిరోధ స్థాయైన 23,800ను అధిగమించినందున.. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. ఈ సూచీకి 24,500 పాయింట్ల వద్ద తదుపరి నిరోధాన్ని అంచనా వేస్తున్నారు. ఒకవేళ కిందకు వస్తే 23,300 పాయింట్ల వద్ద మద్దతు లభించొచ్చని చెబుతున్నారు. ఈవారంలో ఆయా రంగాల షేర్ల కదలికలపై విశ్లేషకుల అంచనాలు ఇలా..

ఐటీ రంగ షేర్లు ఈవారం తీవ్ర ఒడుదొడుకుల మధ్య కదలాడొచ్చు. ఈ రంగంలోని ప్రధాన కంపెనీల (హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఎల్‌టీఐమైండ్‌ట్రీ)తో పాటు ఎంఫసిస్ లాంటి మధ్య తరహా కంపెనీలు ఆర్థిక ఫలితాలను వెల్లడించనుండటమే ఇందుకు కారణం. గతవారం వెల్లడైన ఇన్ఫోసిస్ ఆర్థిక ఫలితాల ప్రభావమూ కనిపించవచ్చు.

సిమెంటు రంగ షేర్లకు ఈవారం లాభాలు రావచ్చు. అయితే జనవరి- మార్చి త్రైమాసికానికి కంపెనీలు ఫలితాలు ప్రకటించనుండటంతో లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

ఔషధ రంగ షేర్లు స్వల్ప శ్రేణిలో కదలాడొచ్చు. ఎగుమతుల కోసం అమెరికా విపణిపై దేశీయ ఔషధ రంగం ఎక్కువగా ఆధారపడి ఉన్నందున.. ఆ దేశ టారిఫ్‌లకు సంబంధించిన పరిణామాలను మదుపర్లు గమనించే అవకాశం ఉంది.

బ్యాంకింగ్ షేర్లు సానుకూలంగానే కదలాడొచ్చు. నిఫ్టీ బ్యాంక్ సూచీ 55,000 పాయింట్లను తాకే అవకాశం ఉంది. గతవారం ఆర్థిక ఫలితాలను వెల్లడించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ షేర్లపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంది.

ప్రభుత్వం మూలధన వ్యయ కేటాయింపులు పెంచిన నేపథ్యంలో భారీ యంత్రపరికరాల రంగంపై విశ్లేషకుల సానుకూల ధోరణి కొనసాగుతోంది.

అమెరికా టారిఫ్‌ల ప్రభావం నుంచి టెలికాం రంగం దూరంగా ఉండటంతో.. జనవరి- మార్చి త్రైమాసిక ఫలితాలు దిశానిర్దేశం చేస్తాయి. భారతీ ఎయిర్‌టెల్‌కొత్త గరిష్ఠ స్థాయిని అందుకోవచ్చు.

దేశీయ ఆర్థిక వ్యవస్థ వృద్ధి నెమ్మదించడం, అంతర్జాతీయంగా గిరాకీపై అమెరికా టారిఫ్‌లు ప్రభావం చూపించొచ్చనే ఆందోళనలతో లోహ రంగ షేర్లకు లాభాలు పరిమితంగానే ఉండొచ్చు. ఎఫ్ఎంసీజీ రంగ కంపెనీల షేర్లు ఈవారం సానుకూల ధోరణిలోనే కదలాడొచ్చు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, ఈ ఏడాది సాధారణానికి మించి వర్షపాతం నమోదు కావచ్చనే అంచనాలు ఉపకరించొచ్చు. అమెరికా టారిఫ్‌ల నుంచి కొంత ఊరట లభించొచ్చనే అంచనాల నేపథ్యంలో వాహన రంగ షేర్లు ఈవారం రాణించే అవకాశం ఉంది. చమురు రంగ కంపెనీల షేర్లకు ఈ వారం లాభాలు పరిమితంగానే ఉండొచ్చు.

## వాహన ఎగుమతులు 53 లక్షలు: సియామ్

దిల్లీ: మన దేశం నుంచి వాహన ఎగుమతులు గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 19 శాతం పెరిగి 53 లక్షలకు చేరాయని పరిశ్రమ సమాఖ్య సియామ్ వెల్లడించింది. ప్రయాణికుల వాహనాలు, ద్విచక్ర వాహనాలు, వాణిజ్య వాహనాలకు విదేశీ విపణుల్లో గిరాకీ బలంగా ఉండటంతోనే ఎగుమతులు పెరిగాయని పేర్కొంది. 2023-24లో 45,00,494 వాహనాలను మన దేశం నుంచి ఎగుమతి చేయగా, 2024-25లో 53,63,089కు పెరిగాయని వివరించింది.

ప్రయాణికుల వాహనాల ఎగుమతులు 6,72,105 నుంచి 15 శాతం పెరిగి 7,70,364కు చేరాయి.

యుటిలిటీ వాహనాల డిస్పాచ్‌లు 2,34,720 నుంచి 54 శాతం వృద్ధితో 3,62,160కు చేరాయి.

ద్విచక్ర వాహన ఎగుమతులు 34,58,416 నుంచి 21 శాతం పెరిగి 41,98,403కు చేరాయి.

త్రిచక్ర వాహన ఎగుమతులు 2 శాతం పెరిగి 3.1 లక్షలకు చేరాయి.

వాణిజ్య వాహనాల ఎగుమతులు 65,818 నుంచి 23 శాతం పెరిగి 80,986కు చేరాయి.

### అమెరికాకు కొన్ని రకాల కొరియర్ సేవలు నిలిపేసిన డీహెచ్ఎల్

దిల్లీ: జర్మనీకి చెందిన కొరియర్ సేవల దిగ్గజం డీహెచ్ఎల్ 800 డాలర్ల కంటే విలువైన ప్యాకేజీలను అమెరికాలో డెలివరీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన టారిఫ్‌లు, చెకింగ్‌లు కఠినం కావడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించింది.

# 2024-25లో 84 లక్షల కొత్త డీమ్యాట్

## గ్రో, ఏంజెల్ వన్ ముందున్నాయ్



దిల్లీ: గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 84 లక్షలకు పైగా కొత్త క్రియాశీలక డీమ్యాట్ ఖాతాలు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో తెరిచారు. ఏడాది క్రితంతో పోలిస్తే 20.5 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం డీమ్యాట్ ఖాతాలు 4.92 కోట్లకు చేరాయి. ఈ వృద్ధికి ప్రధానంగా గ్రో, ఏంజెల్ వన్ డిజిటల్ బ్రోకరేజీలు దోహదపడ్డాయి. ఈ రెండు బ్రోకరేజీలే 57 శాతానికి పైగా కొత్త ఖాతాలను తెరవడం విశేషం.

గ్రో ఒక్కటే 34 లక్షల కొత్త ఖాతాలను తెరిపించింది. ఎన్ఎస్ఈ డీమ్యాట్ వృద్ధిలో దీని వాటా 40 శాతంగా ఉంది. 2024 మార్చిలో 95 లక్షల మంది క్రియాశీలక క్లయింట్లు గ్రో వద్ద ఉండగా, 2025 మార్చి నాటికి ఈ సంఖ్య 1.29 కోట్లకు చేరింది. వార్షిక ప్రాతిపదికన 36 శాతం వృద్ధి నమోదైంది. గ్రో మార్కెట్ వాటా 23.28 శాతం నుంచి 26.26 శాతానికి పెరిగింది.

ఏంజెల్ వన్ 14.6 లక్షల డీమ్యాట్ ఖాతాలను గత ఆర్థిక సంవత్సరంలో తెరిపించింది. ఎన్ఎస్ఈ మొత్తం వృద్ధిలో దీని వాటా 17.38 శాతంగా ఉంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో క్రియాశీలక వినియోగదార్ల సంఖ్య 75.7 లక్షలకు చేరింది. మార్కెట్ వాటా 15.38 శాతంగా నమోదైంది. గ్రో, ఏంజెల్ వన్ బ్రోకరేజీలు రెండూ కలిపి 48.6 లక్షల క్రియాశీలక డీమ్యాట్ ఖాతాలను ఎన్ఎస్ఈకి జత చేశాయి.

వీటితో పాటు జెరోధా 2024-25లో 5.8 లక్షల కొత్త ఖాతాలను తెరిపించింది. ఎన్ఎస్ఈ వృద్ధిలో దీని వాటా 7 శాతంగా నమోదైంది. మార్కెట్ వాటా 16 శాతంగా ఉంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై మదుపర్లకు విశ్వాసం పెరుగుతుండటంతో రెండు, మూడు, నాలుగో అంచె పట్టణాల్లోనూ మార్కెట్ వాటా పెరుగుతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొబైల్ ఆధారిత, సరళ పెట్టుబడి అనుభవానికి మదుపర్లు ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. సంప్రదాయ బ్రోకరేజీలు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ క్లయింట్ల సంఖ్య వార్షికంగా 36.78 శాతం పెరిగి 14.9 లక్షలకు చేరింది. మార్కెట్ వాటా 3 శాతంగా ఉంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్ 3.65 శాతం వృద్ధితో 19.4 లక్షల క్రియాశీలక క్లయింట్లకు చేరింది. ధన్ 9.6 లక్షల మంది క్లయింట్లను కలిగి ఉంది. కొత్త తరం ట్రేడర్ల నుంచి ఈ ప్లాట్‌ఫామ్‌పై ఖాతాలు ఎక్కువగా తెరుస్తుండటంతో 89 శాతం వృద్ధి నమోదైంది.

ఉత్తేజిత దినపత్రిక

# మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని మృతి చెందిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని సిఐటియు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జులై 3 గురువారం ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ ముందు పారిశుద్ధ కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు ధర్నా చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జె నాగరాజు కే ఇస్మాయిల్ సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మృతి చెందిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వీరికి తల్లికి వందనం రేషన్ కార్డ్స్ ఇంటి స్థలాలు శాశ్వత గృహాలు పెన్షన్లు మరియు ప్రభుత్వ శాఖల్లో 62 సంవత్సరాల సర్వీస్ మాదిరిగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు 62 సంవత్సరాల సర్వీసు ఉత్తర్వులు చేయాలని అంతవరకు 60 సంవత్సరాల పేరుతో కార్మికులను తొలగించకూడదని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మిగనూరు మున్సిపల్ లో పారిశుద్ధ కార్మికులు నేటికీ అనారోగ్య కారణాలవల్ల 12 మంది కార్మికులు మృతి చెందారని వీరి కుటుంబ సభ్యులు ఒకరికి ఉపాధి కల్పించాలని గత ఆరు సంవత్సరముల నుండి ప్రభుత్వానికి విన్నవిస్తున్న గత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఈ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తపరిచారు న్యాయమైన సమస్యలను మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26000 ఇవ్వాలని పెన్షన్ గ్రాజువిటీ వారసత్వ హక్కు తదితర కార్మికుల హక్కులను ప్రభుత్వం పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు డిమాండ్ల పత్రం మున్సిపల్ కమిషనర్ గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బికేసన్న కే కాజా లక్ష్మన్న సురేష్ విక్రమ్ నరేష్ శివ ఉరుకుందు పల్లవి రాజు మరియు కారుణ్య బాధితులు గీతాంజలి ఆశాజ్యోతి సిసింద్రీ ఆధారమ్మ రాజారాం పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 03.**

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు . ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈఓ శ్రీ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కొండలయ్య సరిగెత్తుకు సర్వం సిద్ధం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 3**



సి.బెళగల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పీర్ల దేవుళ్ళు కొలువుదీరారు. సి.బెళగల్ గ్రామంలో కొలువుదీరి న కొండలయ్య పీర్లను దర్శించేందుకు భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. గురువారం రాత్రి నుంచి శు క్రవారం వేకువజామున వరకు కొండలయ్య సరిగెత్తు జరుగుతుందని పాత కొండలయ్య మసీద్ వస్తాద్ పోలకల్ మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం వేకువజామున కొత్త కొండలయ్య, జాములయ్యతో కలిసి పాత కొండలయ్య సరిగా నిర్వహిస్తామని మజావర్లు, గ్రామ పెద్దలు తెలియజేశారు.

# పెద్దమరివీడు సర్పంచ్ వి. మౌనికగారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కర్నూలు జిల్లా సెక్రటరీగా బాధ్యత

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం సెక్రటరీగా**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల జులై 3 గురువారం మండలానికి చెందిన పెద్దమరివీడు గ్రామ సర్పంచ్ వి. మౌనిక నియమితులయ్యారు. పార్టీ మార్గదర్శకత్వాన్ని అనుసరిస్తూ, క్షేత్రస్థాయిలో ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై తీసుకుంటున్న చొరవకు గుర్తింపుగా ఈ నియామకం కలిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కీలక బాధ్యతను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ మరియు రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి సూచనలతో పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. ఈ సందర్భంగా స్పందించిన వి. మౌనిక గారు మాట్లాడుతూ "ఇది నాకు గౌరవపూరితమైన బాధ్యత. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకురాలిగా, వారికోసం శ్రమించడమే నా కర్తవ్యం. ఈ నియామకాన్ని నన్ను నమ్మిన నేతలపై ఉన్న నమ్మకానికి న్యాయం చేసేలా బాధ్యతగా స్వీకరిస్తున్నాను. పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు.

## వనములపాడులో సుపరిపాలన తొలిఅడుగు



**ఏడాది పాలన,సూపర్ 6 అమలుపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరణ**

**కరపత్రాలు పంచుతూ ఇచ్చిన హామీలు ఎనభై శాతం నెరవేర్చాం**

**రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ నాయుడు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 3 :**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారంతో పండగ వాతావరణంలో నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించి గత ప్రభుత్వంలో జరిగిన వివక్షతను వివరిస్తూ కూటమి ప్రభుత్వ పాలనను రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు కొనియాడరు. మీ సందర్భంగా గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ గత పాలనలో సంక్షేమం వివక్షత పాలైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'సూపర్ 6' హామీల అమలు వివక్షతకు తావు లేకుండా అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం మరింత చేరువైందన్నారు. ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలతో ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంఅని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతువా అయ్యప్ప రెడ్డి(మిడుతురు మండల తెలుగు యువత నాయకులు)మొయిద్దీన్ (నందికొట్కూరు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి) మధు(పాములపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు) జూటూరు ఆఫీస్, వనవలపాడు జయన్న, లాజర్,తిక్కస్వామి,బీరవోలు శివన్న,బాలు, జూపల్లి పెద్ద స్వాములు, మాధవ్,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించొద్దు.





**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 03.**

ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం రెండవ వార్డులోని రాజీవ్ గాంధీ కాలని, గొల్లవాని గుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి.సి. రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తవ్వి అలాగే వదిలేసిన రోడ్లు పూడ్చాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు సరైన సమయంలో సరఫరా చేయడం వంటివి అక్కడిక్కడే పరిష్కరించాలని అన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి పిర్యాదులు రాకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి , డి.ఈ.లు రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## 19,29వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జులై 3 :**





రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యసూచనలను అనుసరించి గురువారం నందికొట్కూరు పట్టణంలో, 19వ వార్డు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్, వీరం ప్రసాద్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర సురేంద్ర రెడ్డి డోర్ టు డోర్ తిరిగి సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూర్తి జావలి, మహిళా నాయకురాలు మీనాక్షి, అనురాధ, సత్తార్మియా, సౌదీ చాంద్, వహీద్, భరత్, డిష్ ముత్తు, గని, కళాఖర్, జయన్న, శివ, అబ్దుల్లా, సురేషు, రసూల్, షేక్షావలి, విజయ్, పెద్ద అచ్చన్న, లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం: కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 3**



తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాలను వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కూటమీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే వృద్ధాప్య పింఛన్లను వెయ్యి రూపాయలు పెంచి ప్రస్తుతం 4000 రూపాయలను అందిస్తుందని, వికలాంగుల పెన్షన్లను మూడువేల రూపాయలు పెంచి ప్రస్తుతం 6,000 రూపాయలు అందిస్తుందని తెలిపారు. అలాగే కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. అలాగే దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించ్చారని, నిరుద్యోగుల కొరకు డీఎస్సీ నియామకాలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో గుంతలు లేని రహదారులు నిర్మాణాలు కొరకు మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా కేడిసిసి బ్యాంక్ చైర్మన్ కి బెళగల గ్రామస్తులు పోలకల్ నుండి కంపాడు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అలాగే సి బెళగల్ గ్రామంలో త్రాగునీటి సమస్యలు తీర్చాలని తెలిపారు. అలాగే ఈనెల చివరిలోపు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుం టామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన దార్శనికతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పీర్ల దేవుళ్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.



## ఓలా ఎలక్ట్రిక్ కంపెనీకి షాక్..

# సెబీ స్ట్రాంగ్ వార్నింగ్..!

నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణనించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

ఓలా షేరు ధర..

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# 10 రోజుల్లో 46 శాతం పెరిగిన స్టాక్.. 5 ఏళ్లలో లక్షకు రూ.17 లక్షలు!

రక్షణ రంగానికి చెందిన హైదరాబాద్ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. కేవలం 10 సెషన్లలోనే ఏకంగా 46 శాతం లాభాలు అందించింది. అదే అపోలో మైక్రో సిస్టమ్స్. ఈ కంపెనీ స్టాక్ గత 5 సంతవ్సరాల్లో 1631 శాతానికిపైగా లాభాలతో లక్షను రూ.17 లక్షలకుపైగా చేసింది. ఈ స్టాక్ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన రక్షణ రంగంలో సేవలందించే ప్రముఖ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. రూ.4 వేల కోట్ల మార్కెట్ క్యాప్ కలిగిన ఈ హైదరాబాద్ కంపెనీ స్టాక్ తమ ఇన్వెస్టర్లపై కాసులు కురిపిస్తోంది. ఇటీవలి సెషన్స్‌లో గమనిస్తే దూసుకెళ్తోంది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో గత 10 సెషన్లను గమనిస్తే ఈ స్టాక్ ఏకంగా 46 శాతం మేర లాభాలు ఇచ్చింది. షేరు ధర రూ.93 నుంచి రూ.135 పైకి చేరింది. అంతే కాదు గత ఐదేళ్లలో చూసుకుంటే తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్లు అందించింది.

హైదరాబాద్ కేంద్రంగా రక్షణ రంగానికి సంబంధించిన పలు ఉత్పత్తులను తయారు చేస్తోంది అపోలో మైక్రో సిస్టమ్స్. ఇటీవలే డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుంచి రూ.6.14 కోట్లు విలువైన ఆర్డర్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. అలాగే కొద్ది రోజుల క్రితమే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. అందులో కొత్త ఆర్డర్ రూ.130.96 కోట్లు విలువైనవి పొందినట్లు తెలిపింది. ఈ గణాంకాలు పరిశీలిస్తే కంపెనీ ఆర్డర్ బుక్ మంచి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. దీంతో లాభాల్లో దూసుకెళ్తోంది.

అపోలో మైక్రో సిస్టమ్స్ హైదరాబాద్ కేంద్రంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రో మెకానికల్, ఇంజినీరింగ్ డిజైన్, తయారీ, సరఫరా వంటి సేవలు అందిస్తోంది. డిఫెన్స్, స్పేస్, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్టార్లలో వివిధ ఉత్పత్తుల డిజైన్, తయారీ, హై పర్ఫామెన్స్ మిషన్, టై క్రిటికల్ సొల్యూషన్స్ అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల, రక్షణ మంత్రిత్వ శాఖకు వివిధ ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్, సరఫరా చేస్తోంది.




ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 84.38 శాతం పెరిగి రూ.161 కోట్లుగా నమోదు చేసింది. నెట్ ప్రాఫిట్ రూ.15.7 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇది రూ.7 కోట్లుగానే ఉంది. స్టాక్ మార్కెట్‌లో చైనా కొత్త వైరస్ హెచ్ఎంపీవీ భయాలు నెలకొన్న వేళ సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దీంతో అపోల్ మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్‌లోనూ లాభాల స్వీకరణ కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో ఇవాళ్టి ట్రేడింగ్ సెషన్‌లో ఈ వార్త రాసే సమయానికి 2.48 శాతం నష్టంతో రూ.132.28 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.147.55గా ఉండగా కనిష్ఠ ధర రూ.87.99 వద్ద ఉంది. ఈ స్టాక్ గత 5 సంవత్సరాల్లో 1631 శాతం పెరిగింది. అంటే లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.17.31 లక్షల పైన వస్తాయి.

# రిబేట్ ఫామ్స్ అప్డేట్ చేసిన ఐటీ శాఖ..

ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది. ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ




మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ మీరు ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఖాళీగా వదిలేస్తే ఎలాంటి రిబేట్ రాదని గుర్తుంచుకోవాలి. అలాగే పూర్తి వివరాలు తెలుసుకుని అప్డేట్ చేయాలని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్-3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతి ఒచడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడువు పెంచినా సరైన సదుపాయాలు అందుబాటులోకి తేలేదని పేర్కొంటున్నారు.

## 50 వేలు గ్యారెంటీ రిటర్న్స్!

ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ ప్లాన్ కొనుగోలు చేసేందుకు వయసు 90 రోజుల నుంచి గరిష్ఠంగా 65 ఏళ్లుగా ఉంది. కనీస బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలుగా ఉంటుంది. అంటే మీరు చెల్లించే ప్రీమియం మెచ్యూరిటీ సమయానికి రూ.5 లక్షలు నిండాల్సి ఉంటుంది. జీవన్ ఉత్సవ్ పాలసీ ప్రీమియమ్ కాల వ్యవధి 5-16 ఏళ్ల మధ్య ఉంటుంది. తమకు అనువైన టర్మ్ ఎంచుకోవచ్చు. ఈ పాలసీ కొనుగోలు చేసిన తర్వాతా నిర్దేశిత సమయం నుంచి ప్రతి సంవత్సరం పెట్టుబడిలో 10 శాతం చొప్పున పాలసీదారుడికి జీవితాంతం అందిస్తారు. పాలసీ దారుడు 100 ఏళ్లు జీవించి ఉంటే అప్పటి వరకూ డబ్బులు వస్తూనే ఉంటాయి.

ప్రీమియం టర్మ్ 5 ఏళ్లు ముగిసిన తర్వాత మరో 5 సంవత్సరాలు డిఫెర్డ్ పీరియడ్ ఉంటుంది. అంటే 5 ఏళ్లు వేచి ఉండాలి. ఆ తర్వాత ఏడాది అంటే 11వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సమ్ అష్యూర్డ్ నుంచి 10 శాతం మీకు చెల్లిస్తారు. అంటే రూ.5 లక్షల పాలసీ తీసుకున్నారు కాబట్టి అందులో 10 శాతం అంటే రూ.50 వేలు వస్తాయి. పాలసీదారుడు జీవించి ఉన్నంత కాలం గ్యారెంటీ రిటర్న్లు ఉంటాయి.

# ట్రూడో రాజీనామాతో కెనడాకు కొత్త ప్రధాని..

నాలుగు రోజుల క్రితమే కెనడా ప్రధాన మంత్రి పదవకి.. జస్టిన్ ట్రూడో పదవికి రాజీనామా చేశారు. ప్రధాని పదవితో పాటు లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా తప్పుకున్నాడు. దీంతో ఆ దేశానికి కొత్త ప్రధాన మంత్రి రాబోతున్నాడు. ముఖ్యంగా మార్చి 9వ తేదీన లిబరల్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆ అధ్యక్ష పదవిలోకి వచ్చే వ్యక్తే.. ఆ దేశ నూతన ప్రధాని అవుతాడని అంతా అనుకుంటున్నారు.

జనవరి 6వ తేదీన కెనడా ప్రధాన మంత్రి తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. అలాగే లిబరల్ పార్టీ అధ్యక్ష పదవీ బాధ్యతల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు వివరించారు. అయితే ఈ స్థానాల్లోకి మళ్లీ ఎవరు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈక్రమంలోనే తాజాగా లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. తమ పార్టీ అధ్యక్షుడిని మార్చి 9వ తేదీన ఎన్నుకుంటామని ప్రకటించింది. అయితే ఆ పార్టీ అధ్యక్ష పదవిలోకి రాబోయే వ్యక్తే ఆ దేశ ప్రధాని కూడా అవుతాడని అంతా భావిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

2015లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కెనడా ప్రధాన మంత్రి బాధ్యతలను చేజిక్కుంటున్నారు జస్టిన్ ట్రూడో. అయితే ఈమధ్య కాలంలో సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై

**ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు.**



తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు అమెరికా నుంచి కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి మొదలు అయింది. ఇటీవలే అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్.. పదవీ బాధ్యతలు స్వీకరించకముందే కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తామని తెలిపారు. అలాగే వలసలు, అక్రమ రవాణా నిరోధించకపోతే కెనడాను తమ దేశ 51వ రాష్ట్రంలో చేర్చుకుంటామని ప్రకటించారు.

ఇలా ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు. అలాగే కొత్త నేతను ఎన్నుకున్న తర్వాతే ఇదంతా జరుగుతందని చెప్పుకొచ్చారు. కొత్త ప్రధాని ఎంపిక ప్రక్రియను కొనసాగించేందుకు మార్చి 24వ తేదీ వరకు పార్లమెంటును వాయిదా వేస్తున్నట్లు జస్టిన్ ట్రూడో స్పష్టం చేశారు. ఇక అప్పటి నుంచి కెనడా తదుపరి ప్రధాని ఎవరనే దానిపై పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. మార్చి 9వ తేదీన పార్టీ అధ్యక్షుడు ఎవరో తేలుస్తామని పార్టీ చెప్పగా.. ప్రధాని కూడా ఆయనే అవుతాడని అంతా డిసైడ్ అయిపోయారు. ముఖ్యంగా ఈ పదవిని చేజిక్కుంచుకునేందుకు అనేక మందే లైన్లో ఉన్నారు. కానీ ఎక్కువగా ఈ ఐదుగురిలోనే అధ్యక్ష పదవి వరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వారిలో భారత సంతతికి చెందిన ఎంపీలు అనితా ఆనంద్, జార్జ్ చాహల్, చంద్ర ఆర్యలతో పాటు క్రిస్టినీ ఫ్రీలాండ్, మార్క్ కార్నీ పేర్లు వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## పిల్లల్ని కంటే 84 వేలిస్తాం..



పెళ్లైన ప్రతీ అమ్మాయి కోరుకునే మొదటి కోరిక తాను తల్లి కావాలని. ఎక్కడో కొందరు తప్పితే అందరూ అమ్మ అనే పిలుపు కోసం అందరూ వేచి చూస్తుంటారు. ఎన్ని ఆరోగ్య సమస్యలు వచ్చినా, ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అయినా తల్లేయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ తల్లి అయితే తామే ఆర్థిక సాయం చేస్తామంటూ రష్యా సర్కారు ముందుకు వచ్చింది. మొత్తంగా 84 వేల రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీ కోసం. పెళ్లి చేసుకున్న ప్రతీ అమ్మాయి తాను తల్లి కావాలని ఎన్నెన్నో కళలు కంటుంది. ఏవైనా సమస్యలు ఉన్నా ఆస్పత్రుల చుట్టూ తిరిగుతూ.. లక్షల్లో డబ్బు ఖర్చు చేసి మరీ అమ్మా అనే పిలుపుకు దగ్గరవుతుంది. ఆరోగ్య సమస్యలు, ఎన్ని ఆర్థిక సమస్యలు వచ్చినా తల్లిదండ్రులు లెక్కచేయరు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ రష్యాలో మాత్రం తల్లి కావాలంటే ఆర్థిక సమస్యల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే తల్లయ్యే ప్రతీ అమ్మాయికి ఆ సర్కారు 84 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

**పాతికేళ్లుంటే చాలు 10 వేల రూబిళ్లు..**

25 ఏళ్లకంటే తక్కువ ఉన్న విద్యార్థులు ఎవరైనా సరే తల్లి అయితే రష్యా సర్కారు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా 10, 000 రూబిళ్లు అంటే ఇండియా కరెన్సీలో అక్షరాలా 84 వేల రూపాయలు అందజేస్తామని వివరించింది. రష్యాలోని కరేలియా ప్రాంత వాసుల అయి ఉండి.. స్థానిక విశ్వవిద్యాలయం లేదా కళాశాలల్లో విద్యనభ్యసించే ప్రతీ అమ్మాయికి ఈ ఆఫర్ వర్తిస్తుందని వెల్లడించింది. అయితే పిల్లల్ని కనేందుకు రష్యా సర్కారు ప్రోత్సహకాలను అందించేందుకు పెద్ద కారణమే ఉందిలెండి.

**వృద్ధుల సంఖ్య పెరుగుతూ యువత సంఖ్య తగ్గుతూ..**

రష్యాలో రోజురోజుకూ జనాభా తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా వృద్ధుల సంఖ్య విపరీతంగా పెరుగుతూ యువత సంఖ్య బాగా తగ్గుతూ వస్తోంది. చైనా, జపాన్ వంటి దేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ దేశాలు సైతం ప్రోత్సహకాలు అందించాయి. అదే బాటలో నడవాలని రష్యా కూడా నిర్ణయించుకుంది. ఈక్రమంలోననే పలు ప్రోత్సహకాలు అందించేందుకు సిద్ధం అయింది. గతంలో మొదటి సారి తల్లి అయిన మహిళకు 6,34,400 రూబిళ్లు ఇచ్చేవాళ్లు. కానీ 2024లో దీన్ని 6, 77, 000లకు పెంచారు. అలాగే రెండోసారి తల్లయ్యే మహిళలకు 8,33,000 రూబిళ్లు ఇస్తుండగా.. గతేడాది నుంచి దీన్ని 8,94,000లకు పెంచారు.

**25 ఏళ్ల కనిష్టానికి చేరుకున్న రష్యా జనాభా రేటు**

2024 మొదట్లో రష్యాలో కేవలం 5,99,600 జననాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2023తో పోలిస్తే 16 వేల జననాలు తగ్గాయి. గత పాతిక సంవత్సరాలలో ఇంత తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదు. ఇది చూస్తుంటేనే రష్యాలో జనాభా పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ ప్రోత్సహకాలు అందిస్తూ.. జనాభా వృద్ధి కోసం రష్యా చర్యలు చేపట్టింది.

## పోలీసుగా మారిన యూపీ గ్యాంగ్‌స్టర్..

గ్యాంగ్‌స్టర్ నుంచి నేరుగా హోంగార్డుగా ఉద్యోగాన్ని సంపాదించాడు. జెహానాగంజ్‌కు చెందిన మున్నా యాదవ్‌ను 1984వ సంవత్సరంలో హత్య చేశాడు. ఈ ఒక్క హత్య మాత్రమే కాకుండా అనేక దొంగతనాలు, దోపిడీలకు కూడా పాల్పడ్డాడు. 1984 నుంచి 1987 వరకు అంటే మూడేళ్ల పాటు అనేక కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈక్రమంలోనే 1988వ సంవత్సరంలో యూపీ పోలీసులు నక్కుపై గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేశారు. మోస్ట్ వాంటెడ్‌గా కూడా ప్రకటించారు. ఇక అప్పటి నుంచి నక్కు ఎవరికీ కనిపించలేదు. అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని అంతా భావించారు. చాలా రోజుల పాటు పోలీసుల గాలింపు చర్యలు చేపట్టినా అతడు దొరక్కపోవడంతో.. కేసును పక్కన పెట్టేశారు. కానీ నక్కు మాత్రం తాను చేసిన నేరాల నుంచి తప్పించుకోవడానికి ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తన పేరుతో పాటు ప్రాంతాన్ని కూడా మార్చుకున్నాడు. నక్కు పేరును తొలగించుకుని నందలాల్ యాదవ్‌గా మార్చుకున్నాడు. అలాగే అందులో తన తండ్రి పేరును కూడా మార్చాడు. లోకై యాదవ్ కొడుకుగా పెట్టుకున్నాడు. 4వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న అతడు 8వ తరగతి వరకు చదువుకున్నట్లుగా నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించుకున్నాడు.

ఈ ఆధారాల సాయంతోనే 1989లో హోంగార్డుగా ఉద్యోగం సంపాదించాడు. 1922లో స్థానిక పోలీసులు నందలాల్ యాదవ్ క్యారెక్టర్ సర్టిఫికేట్‌పై సంతకాలు చేయడం గమనార్హం. ఇక అప్పటి నుంచి 2024 వరకు పోలీస్ స్టేషన్‌లోనే హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు నక్కు. దాదాపు 35 సంవత్సరాలుగా పక్కనే ఉన్న ఈ గ్యాంగ్‌స్టర్‌పై.. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.

# స్క్విడ్‌గేమ్ సూట్‌లో పార్లమెంటుకు...

సాధారణంగా పార్లమెంటు సమావేశాలకు ఉభయసభల ఎంపీలు వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా అనేక మంది ఎంపీలు.. స్క్విడ్ గేమ్‌లో కంటెస్టెంట్ల లాగా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి.. పార్లమెంటులోకి వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే?

స్క్విడ్ గేమ్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఫేమస్ అయిన వెబ్‌సిరీస్‌లలో ఇదీ ఒకటి. అందులో నిర్వహించే గేమ్‌లో ఓడిపోయిన వారిని చంపేస్తూ ఉంటారు. ఈ స్క్విడ్ గేమ్‌లో గెలిచిన వారికి భారీగా డబ్బు లభిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల విడుదలైన స్క్విడ్ గేమ్ 2 బాగా పాపులర్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. స్క్విడ్ గేమ్ సిరీస్‌లో



నటించే నటీనటులు వేసుకునే గ్రీన్ కలర్ డ్రెస్‌ను లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు వేసుకుని.. పార్లమెంటుకు రావడం కనిపిస్తోంది. పార్లమెంటులో ప్రసంగిస్తుండటం కూడా ఆ వీడియోలో చూడొచ్చు. ఇక లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాత్రం అందరిలా కాకుండా బ్లాక్ కలర్ డ్రెస్‌లో కనిపించారు.

అయితే ఇదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – ఏఐ మాయ. ఏఐ ఉపయోగించి భారత రాజకీయ నాయకులకు సంబంధించి రూపొందించిన ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా సహా అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఆ వీడియోలో కనిపించారు.

ఇక గ్రీన్ సూట్‌లో వారంతా పార్లమెంట్‌కు వచ్చి.. సమావేశాల్లో పాల్గొన్నట్టుగా ఉన్న ఆ వీడియో నెటిజన్లు బాగా నచ్చుతోంది. దీంతో ఆ వీడియోకు లైక్‌లు, షేర్లు, కామెంట్ల వర్షం కురుస్తోంది. ఆ వీడియో చూడటానికి బాగుందంటూ నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు సభలో ప్రసంగిస్తున్నట్లు కూడా అందులో ఉంది. స్క్విడ్ గేమ్ ఫస్ట్ సీజన్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే స్క్విడ్ గేమ్ సీజన్ 2 నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. స్క్విడ్ గేమ్ సీజన్ 2 విడుదలైన తొలి వారం రోజుల్లోనే అత్యధికంగా 68 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 92 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ ర్యాకింగ్స్‌లో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే స్క్విడ్ గేమ్ 3 ఉంటుందని సీజన్ 2 చివర్లో రివీల్ చేశారు.

# వరుస గుండెపోటు మరణాలు

**న్యూఢిల్లీ:** కరోనా మహమ్మారి తర్వాత దేశంలో ఆకస్మిక మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు వారు కూడా కార్డియాక్ అరెస్ట్‌తో ప్రాణాలు కోల్పోతుండటం కలవరపెడుతోంది. కర్నాటక లోని హసన్ జిల్లాలో వరుస గుండెపోటు మరణాలపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి సంస్థలు దీనిపై పరిశోధనలు చేపట్టి కీలక విషయాలు వెల్లడించాయి. ఈ మరణాలకు, కొవిడ్ వ్యాక్సిన్లతోఎలాంటి సంబంధం లేదని తమ అధ్యయనాల్లో తేలినట్లు స్పష్టం చేశాయి. మునుపటి అనారోగ్య సమస్యల ప్రభావమే ఆయా వ్యక్తుల మరణాల్లో కీలక అంశమని పేర్కొన్నాయి. ఈమేరకు అధ్యయనాల నివేదికలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. జన్యుపరమైన సమస్యలు, జీవన శైలి, మునుపటి అనారోగ్యాలు.. ఇలా ఏవైనా కావొచ్చు' అని అధ్యయనాల్లో తెలిపాయి. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తప్పుదోవ పట్టించేవేనని పునరుద్ఘాటించాయి. ఆధారాల్లేకుండా చేసే ఇలాంటి ప్రచారాలు వ్యాక్సిన్లపై విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తంచేశాయి. కొవిడ్ మహమ్మారి సమయంలో ఈ టీకాల వల్లే ఎంతోమంది ప్రాణాలు నిలిచాయని గుర్తుచేశాయి. 18-45 ఏళ్ల వయసు వారిలో ఆకస్మిక మరణాలు సంభవించడంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ), ఎయిమ్స్ పరిశోధనలు చేశాయి. 2023 మే-ఆగస్టు మధ్య 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పలు ఆసుపత్రుల్లో సర్వే చేశాయి. ఆరోగ్యంగా కన్పించినప్పటికీ 2021 అక్టోబరు నుంచి 2023 మార్చి మధ్య ఉన్నట్టుండి మరణించిన వారి డేటాను పరిశీలించాయి. వీటిని అధ్యయనం చేసిన తర్వాత.. ఈ ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని గుర్తించినట్లు ఆయా సంస్థలు వెల్లడించాయి. 'భారత్‌లో కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితం, సమర్థవంతమైనవి. వీటివల్ల దుష్ప్రభావాలు చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే కన్పించాయి. గుండె సంబంధిత ఆకస్మిక మరణాలకు అనేక కారణాలు ఉన్నాయి.

# టిబెట్ బౌద్ధగురువు ఎంపికలో చైనా జోక్యం సహించడం

న్యూఢిల్లీ: టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తాజాగా చైనాకు షాక్ ఇచ్చారు. 15వ దలైలామా ఎంపిక పక్రియ కొనసాగుతుందని.. దానిని నిర్వహించే అధికారం గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని తేల్చిచెప్పారు. ఈమేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.తన వారసత్వం కొనసాగాలా, వద్దా అనే విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని తాను 1969లోనే వెల్లడించినట్లు దలైలామా పేర్కొన్నారు. తాజా అభిప్రాయాల ఆధారంగా గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్ మాత్రమే దలైలామా పునర్జన్మను నిర్ణయిస్తుందని.. ఈ పక్రియలో మరెవరికీ జోక్యం చేసుకొనే అధికారం లేదని తేల్చిచెప్పారు. 2011 సెప్టెంబర్ 24నే తాను టిబెట్ బౌద్ధ మత పెద్దలు, నాయకులు, ఇతర సంస్థలతో భేటీ నిర్వహించి.. తన వారసుడి ఎంపిక కొనసాగించాలా..? అనే అంశంపై అభిప్రాయాలు కోరినట్లు పేర్కొన్నారు. దీనికి అన్నివర్గాల నుంచి సానుకూల స్పందనలు వచ్చాయన్నారు. స్పందించిన వారిలో టిబెట్ మతపెద్దలు, చైనాలోని వారు కూడా ఉన్నట్లు వెల్లడించారు. తన వారసత్వం భవిష్యత్తులో కొనసాగాలని వారంతా కోరుకున్నట్లు తెలిపారు. చాలా ఏళ్ల క్రితం దలైలామా ఒక దశలో తనతోనే ఈ సంప్రదాయం ముగిసిపోతుందని ఆందోళన చెందారు. కానీ, ఆ తర్వాత తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని చెప్పారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే కీలుబొమ్మను దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ఎప్పటినుంచో ఉబలాటపడుతోంది. ఆ ప్రాంతాన్ని 1950లో ఆక్రమించిన చైనా- ఆ తరవాత దాన్ని తన భూభాగంలోకి మార్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసింది. ముఖ్యంగా చైనీస్ మూలాలున్న హన్ జాతి ప్రజలు ఇబ్బడిముబ్బడిగా టిబెట్‌లో స్థిరపడేలా చేసింది. ఆక్రమణ తరవాత లక్షల సంఖ్యలో అక్కడి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలించి వారికి బ్రెయిన్ వాష్ చేసింది. అక్కడి పీఠభూమిలో విస్తారంగా బొగ్గు, రాగి, క్రోమియం, లిథియం, జింక్, సీసం, బోరాన్ నిక్షేపాలు ఉండడంతో వాటిపైనా చైనా కన్నేసింది. టిబెట్‌పై పట్టు కోసం భవిష్యత్తులో దలైలామా స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఆ స్థానం ఎంపికలో పంచయిన్ లామా పాత్ర చాలా కీలకం. టిబెట్‌లోనే ఉండిపోయిన పంచయిన్ లామా 1989లో అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. పంచయిన్ లామా వారసుడిగా ఎంపికైన బాలుడిని తన అధీనంలో ఉంచుకొన్నట్లు కొన్నేళ్ల కిందట బీజింగ్ ప్రకటించింది. ఈ ఎత్తుగడలను గ్రహించిన దలైలామా తన పునర్జన్మ టిబెట్ బయట కూడా జరగొచ్చని ప్రకటించారు. దీంతోపాటు వారసుడిని ఎంపిక చేసే పక్రియ కూడా తమదేనని తేల్చిచెప్పారు.

# డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ప్రోత్సాహం ఏదీ

## వ్యవసాయానుబంధ రంగాలకు దక్కని ఊరట

## నిపుణుల సలహాలు పట్టించుకోని పాలకులు



**న్యూఢిల్లీ:** దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయ లేనంతకాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు. నదుల అనుసంధానం జరగడం లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు 44,500 కోట్ల వరకు ఉన్నట్లు అంచనా. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధిం చాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దీంతో ప్రధాన సమస్యలపై ప్రజల ఆవేదన పట్టించుకోవడం మానేశారు.

# హిమాచల్‌లో భారీ వర్షాలు

## ఉధృతంగా ప్రవహిస్తున్న బియాస్ నది

## 51 మంది మృతి చెందినట్లు ప్రకటన



**చండీఘడ్:** హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జర్జ÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఐఎంఆ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

## తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ పునర్వ్యవస్థీకరణ

## దీపరివాహక ప్రాంత నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు

## రెవెన్యూ,సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటి



హైదరాబాద్: ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాధ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపిడిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ డైరెక్టర్ బి. గోపి. ఐఎండీ అధికారిణి నాగరత్నం. సివిల్ సప్లయిస్ డైరెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణమాఫీకి 33 కోటు

## 5691 మంది చేనేత కార్మికులకు లబ్ది

## పరిపాలన అనుమతులు జారీచేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ కోసం రూ. 33 కోట్లకు పరిపాలన అనుమతులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2017 ఏప్రిల్ 1వ తేది నుండి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకొన్న రూ. లక్ష వరకు రుణాల (అసలు, వడ్డీ కలిపి)కే మాఫీ వర్తిస్తుందని మంత్రి తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారిగా లబ్దిదారుల వెరిఫికేషన్ పక్రియ కొనసాగు తుందని, వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాలలో రుణమాఫిని జమ చేయడం జరుగుతుందని అన్నారు. రుణ మాఫీ జరిగిన అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే బ్యాంకర్లు మళ్లీ ఆ మేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయని మంత్రిగారు పేర్కొన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 920 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. చేనేత కార్మికులకు ఎల్లప్పుడు పనికల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రభుత్వ శాఖలు ÷ుఉఅక్ష నుండే వస్త్రాలు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఇప్పటికే 579 కోట్ల విలువైన వస్త్రాలకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఆర&ధర్లు వచ్చాయని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పథకం ద్వారా సిరిసిల్లలోని 16 వేల మరమగ్గాలకు నిరంతరం పని కల్పించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 193 కోట్లు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం కార్మికులకు చెల్లించకుండా వదిలేసిన 290 కోట్లను నేతన్నకు చేయూత పథకం కింద కార్మికుల ఖాతాలలో జమ చేశామన్నారు. మా ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా మరోసారి తెలియజేశారు.

# తెలంగాణలో విస్తారంగా వర్షాలు

## అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెండురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం సైతం పడనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో మంగళవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. విత్తనాలు వేసి వర్షం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న రైతులకు ఇది శుభవార్త అనే చెప్పాలి. ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీయనున్నాయి. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడనుంది. రాష్ట్రంలో ఉరుములతో కూడిన వర్షం పడనున్న నేపథ్యంలో జనాలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గార్లలో 85.3 మిమీ వర్షం కురిసింది. భద్రాద్రి జిల్లా బుర్గంపహాడ్‌లో 72.3 మిమీ, ఖమ్మం జిల్లా సింగరేణి ప్రాంతంలో 62 మిమీ వర్షం పడింది. జీహెచ్‌ఎంసీ పరిధిలోని సెంట్రల్ / సౌత్ సిటీలో మోస్తరు వర్షాలు నమోదయ్యాయి. షేక్‌పేట 43.8 మిమీ, బంజారాహిల్స్ 43 మిమీ, ఖైరతాబాద్ 40 మిమీ, గన్‌ఫౌడ్రీ 37 మిమీ, మలక్‌పేట 37 మిమీ వర్షం కురిసింది.

# ప్రెగ్నెన్సీ టైమ్‌లో ఈ ఆసనాలు వేస్తే..!

గర్భిణుల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గర్భంతో ఉన్న మహిళలు ముఖ్యంగా రెండో, మూడో త్రైమాసికాల్లో కొన్ని యోగాసనాలు ప్రాక్టీస్ చేస్తే.. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు జరగుతుందని నిపుణులు అంటున్నారు. యోగా ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే.. వెన్నునొప్పి, వాపు, నిద్రలేమి వంటి సమస్యలను దూరం చేయడానికి సహాయపడుతుంది. అయితే, గర్భిణులు యోగాసనాలు ప్రాక్టీస్ చేసే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మేలు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రాక్టీస్ చేస్తే.. సురక్షితం అని గుర్తుంచుకోండి. ప్రెగ్నెన్సీ సమయంలో ఏ యోగాసనాలు ప్రాక్టీస్ చేస్తే తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మంచిదో ఈ స్టోరీలో చూసేయండి.

వృక్షాసనం.. సుఖ ప్రసవం కావడానికి కటి వలయం, పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారడం ఎంతో అవసరం. వృక్షాసనం వల్ల ఈ రెండు ప్రయోజనాలు చేకూరతాయి. అలాగే మానసిక ప్రశాంతతకు, శరీరం బ్యాలన్స్ అవడానికీ వృక్షాసనం తోడ్పడుతుంది.

ఇలా వేయండి.. వృక్షాసనం వేయడానికి.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు











**వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి.**

కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచిది..

ఉష్ట్రాసనం.. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు ఉష్ట్రాసనం ప్రాక్టీస్ చేస్తే.. వెన్నెముకకు చక్కటి సపోర్ట్ లభిస్తుంది, భుజాలు, ఛాతీ, పిరుదులు.. వంటివి ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. ఇక డెలివరీ సమయంలో బేబీని బయటికి నెట్టేటప్పుడు కాళ్లు ఎంత ఫ్లెక్సిబుల్‌గా ఉంటే మనపై ఒత్తిడి అంత తగ్గుతుంది.

ఇలా వేయండి.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. శరీరం సహకరించినంత వరకే వంగండి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి.

వీరభద్రసనం.. ఈ భంగిమను సాధన చేయడం వల్ల కటి వలయంలోని కండరాలకు చక్కటి వ్యాయామం అంది అవి మరింత దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. తద్వారా ప్రసవం సమయంలో ఇబ్బందులు రావు.

ఇలా వేయండి.. రెండు కాళ్లూ కొంచెం దూరంగా పెట్టి సౌకర్యంగా ఉండేట్లు చూసుకోవాలి. ఎడమ పాదాన్ని వెనుకవైపునకు జరపాలి. కుడికాలు అలానే ఉండాలి. పిరుదులను వీలైనంత కిందికి వంచి, కుడి మోకాలిని 90 డిగ్రీలు వంచాలి. ఎడమ మోకాలు వంచకుండా తిన్నగానే ఉండాలి. రెండు చేతులూ భుజాలకు సమాంతరంగా చాచి ఉంచి ముందుకు చూస్తుండాలి.

వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి. రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించి, రక్తప్రసరణను క్రమబద్ధీకరించి, జీవక్రియల్ని వేగవంతం చేస్తాయివి! ఈ క్రమంలో సాధారణంగా ఊపిరి తీసుకుంటూ ఒక్కో భంగిమలో సుమారు 10 సెకన్ల పాటు ఉండాలి.

---

# పిల్లలకి జ్ఞాపకశక్తి పెరగాలంటే...









చదివే పిల్లలకి జ్ఞాపకశక్తి ఉండడం వల్ల వారు చదువులో ముందుడడమే కాదు. జీవితంలోనూ ముందుంటారు. మరి అలా జ్ఞాపకశక్తి పెరగాలంటే వారికి మంచి పోషకాహారం ఇవాలి అందులో భాగంగానే నేడు పిల్లల జ్ఞాపకశక్తిని పెంచే ఫుడ్స్ గురిచి తెలుసుకుందాం.

బ్లూ బెర్రీస్.. బెర్రీస్‌లో బ్లూ బెర్రీస్ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. పరిశోధన ప్రకారం, బ్లూ బెర్రీస్ ఆంథోసైనిన్స్ ఉత్తమ సహజ వనరులు. ఈ సమ్మేళనం బ్రెయిన్లోని న్యూరాన్లు తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి హెల్ప్ చేస్తుంది.

బ్రకోలీ.. పిల్లలకి బ్రకోలీ ఇవ్వడం కూడా చాలా మంచిది. దీనిలో విటమిన్ కె పుష్కలంగా ఉండి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. బ్రకోలీ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీని వల్ల శరీరం కేంద్ర నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సాయపడుతుంది.

డ్రైఫ్రూట్స్.. నట్స్, డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. రోజూ కొన్ని డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాంసకృత్తులు, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా వాల్‌నట్స్, పిస్తాలు, బాదం, జీడిపప్పులు పిల్లలకి తినిపించండి. దీని వల్ల పిల్లల నాడీ వ్యవస్థని ఆరోగ్యంగా ఉండడానికి డ్రై ఫ్రూట్స్ హెల్ప్ చేస్తాయి. చేపలు.. పిల్లలకి ఇచ్చే బెస్ట్ ఫుడ్స్‌లో చేపలు కూడా ఉంటాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌ని కలిగి ఉన్న చేప పిల్లల అభివృద్ధికి చాలా మంచిది. ఈ కొవ్వు ఆమ్లాలు బ్రెయిన్ డెవలప్‌మెంట్, పనితీరుకి చాలా మంచిది. ఒమేగా 3 అధికంగా ఉండే ఆహారాలు పిల్లలకి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కాబట్టి, పిల్లలకి రెగ్యులర్‌గా చేపలని తినిపించొచ్చు.

ఆకుకూరలు.. పిల్లలకు ఆకుకూరలు పెట్టడం చాలా మంచిది. ఆకుకూరలు జీవక్రియని పెంచుతాయి. ఇది త్వరగా జీర్ణమవుతుంది. శరీరానికి పోషకాలను అందిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పాలకూరలో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచే విటమిన్లు, ఖనిజాలకి మూలం.

గుడ్డు.. పిల్లలకి ప్రతిరోజూ గుడ్లు ఇవ్వడం చాలా మంచిది. గుడ్డులో ప్రోటీన్ ఉంటుంది. ఇది పిల్లలకి పెట్టడం వల్ల వారికి శక్తి పెరుగుతుంది. కోడిగుడ్డు పచ్చ సొనలో కోలిన్ పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు గుడ్లలో ఫోలేట్, ఫాస్పరస్, కాల్షియం, జింక్, సెలీనియంతో పాటు విటమిన్స్ ఎ, బి2, బి5, బి6, డి, ఇ, కెలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌ని ప్రోత్సహిస్తాయి.

---

# విటమిన్ డి అందాలంటే ఇవి తినండి..




బాడీలో విటమిన్ డి లోపం కారణంగా చాలా సమస్యలు వస్తాయి. విటమిన్ డి లోపం ప్రపంచ జనాభాలో 13 శాతం వరకూ ఎఫెక్ట్ చేస్తుంది. అందుకే అసలు విటమిన్ డి ఎందుకు అవసరం. రోజు ఎంత తినాలో ఎలా సమస్యని అధిగమించాలో ఇప్పుడు చూద్దాం.








విటమిన్ డి లోపం ఎందుకొస్తుంది..

విటమిన్ డి అంటే.. విటమిన్ డి కొవ్వులో కరిగే విటమిన్ ఇది కాల్షియం శోషణకి చాలా ముఖ్యమైనది. విటమిన్ డి ఆరోగ్య కణాల పెరుగుదలకు, ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తుంది. దీని వల్ల ఎముకల బలంగా మారతాయి. పిల్లల్లో రికెట్స్ వ్యాధిని రాకుండా చేస్తుంది. వయసు ఎక్కువగా ఉన్నవారిలో బోలు ఎముకల సమస్య నుంచి కాపాడుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది.

రోజుకి ఎంత విటమిన్ డి.. నేషనల్ అకాడమీ ఆఫ్ మెడిసిన్ 600–800 సరిపోతుందని చెబుతోంది. రోజుకి 4000 విటమిన్ డి తీసుకోవడం చాలా మందికి అవసరమని చెబుతున్నారు. అయితే, కొంతమందికి రక్తస్థాయిలను పెంచడానికి తాత్కాలికంగా ఎక్కువ మోతాదులో అవసరం కావొచ్చు. నాన్ టాక్సిక్ అయినప్పటికీ, 4000 యొక్క దీర్ఘకాలిక మోతాదులు ఉత్తమంగా నివారించబడతాయి.

ఎండకి ఎందుకు ఉండాలంటే.. సూర్యరశ్మిని విటమిన్ డి అంటారు. సూర్యుని నుండి లభించే ఉత్తమ పోషకాల్లో ఒకటి. ఎండలో మనం ఉన్నప్పుడు విటమిన్ డి లభిస్తుంది. సూర్యుని నుండి లభించే ఎండ మనం ఆహారం ద్వారా తీసుకున్నదానికంటే రెండు రెట్లు ఎక్కువ. అయినా, ముదురు రంగు ఉన్నవారు మెలనిన్ ఉత్పత్తి పెరగడం వల్ల విటమిన్ డి ఉత్పత్తి తగ్గుతుంది. వృద్ధాప్యం తర్వాత చర్మంలో విటమిన్ డి సహజంగా తగ్గుతుంది. ఎండ ఉన్న ప్రదేశాల్లో ఉన్నవారికి విటమిన్ డి లోపం ఉండదు. రోజుకి ఎంతసేపు ఎండలో.. రోజువారీ విటమిన్ డి కోసం కేవలం 8 నుంచి 15 నిమిషాల వరకూ ఎండలో ఉంటే చాల్నా. ముదురు రంగు ఉన్నవారికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే, 15 నిమిషాల కంటే ఎక్కువసమయం ఉండొద్దు. వీటితో పాటు కొన్ని ఫుడ్స్ తినాలి. అవేంటో చూద్దాం.

ఫ్యాటీ ఫిష్.. సీ ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. చేపల రకాన్ని బట్టి విటమిన్ డి కంటెంట్ మారుతుంది. అందులో ట్యూనా చేప, మాకేరెల్, గుల్లలు, రొయ్యలు, సార్డినెస్, అంకోవిస్, వీటన్నింటిలో ఒమేగా 3 ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.



పుట్టగొడుగులు.. పుట్టగొడుగుల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా అడవీ ప్రాంతంలో పెరిగిన పుట్టగొడుగుల్లో విటమిన్ డి అధిక స్థాయిలో ఉంటుంది. విషపూరిత కారకాలను నివారించడానికి నేచురల్ పుట్టగొడుగులని తినడం మంచిది. గుడ్లు.. సహజంగానే విటమిన్ డి లభించే ఫుడ్స్‌లో గుడ్డు సొన కూడా ఒకటి కోడి జాతిని బట్టి గుడ్లలో విటమిన్ డి పరిమాణం మారు తుంది. కాబట్టి, కచ్చితంగా రోజుకి ఓ గుడ్డు తినడం మంచిది. వీటితో పాటు.. ఆవుపాలు, సోయా పాలు, బాదం పాలు, పత్తి పాలు వంటి ప్లాంట్ బేస్డ్ మిల్క్ ప్రోడక్ట్స్, నారిం జరసం, ధాన్యాలు, పెరుగు, విటమిన డి టోఫు వంటి ఫుడ్స్‌లోనూ ఉంటుంది.

---

# బాదం నూనెతో..









బాదం నూనెతో.. ప్రకాశవంతమైన చర్మం, ఒత్తైన జుట్టు మీ సొంతం..!

అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్ దేస్ ఎ లాప్‌టాప్స్, స్మార్ట్ వాచీలు, హెడ్ ఫోన్స్ ఇంకా మరెన్నో వాటిపై 65% వరకు తగ్గింపు

మచ్చలేని, మృదువైన, ప్రకాశవంతమైన చర్మం.. ఒత్తైన, పట్టులాంటి పొడవైన జుట్టు కావాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అయితే, కాలుష్యం, ధూళి, దుమ్ము, సూర్యకిరణాలు, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చర్మ, కేశ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఆ కారణాల వల్ల చర్మం, జుట్టు నిస్తేజంగా, నిర్జీవంగా మారుతుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టి, అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బాదం నూనె సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే విటమిన్ 'ఇ', ఎ, మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్స్, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు మీ సౌందర్యాన్ని రక్షిస్తాయి.

చర్మ సమస్యలు దూరం.. చర్మంపై అప్లై చేసుకోవడానికి స్వీట్ బాదం నూనె మాత్రమే వాడాలని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ బాదం నూనెలో హైపోఅలెర్జెనిక్ గుణాలు ఉంటాయి. బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది స్కిన్ ఇన్ఫ్లమేషన్, వాపు, చికాకు, దురద వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

మెరిసే చర్మం మీ సొంతం.. చర్మానికి రోజూ బాదం నూనె అప్లై చేసుకుంటే.. ప్రకాశవంతమైన, మృదువైన చర్మాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో మెండుగా ఉండే విటమిన్ ఇ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీన్ని తరచూ చర్మానికి అప్లై చేసుకుంటే.. చర్మం ఛాయ కూడా మెరుగుపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

ముడతలు మాయం.. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.

డార్క్ సర్కిల్స్ దూరం.. ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య డార్క్ సర్కిల్స్. రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెను కళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తగ్గుతాయి.

చర్మం తాజాగా మారాలంటే.. కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. మీ చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచుకో వాలంటే.. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

హెయిర్ డ్యామేజ్ అయితే.. సూర్య కిరణాలు, కాలుష్యం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం , ఆలివ్ నూనెల్ని సమభాగాలుగా తీసుకొని మిక్స్ చేయండి. ఈ నూనెతో కుదుళ్లను మర్దన చేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండు సార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.. బాదం నూనె హెయిర్ గ్రోత్కు అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిం చడమే కాదు.. కేశాలకు కాంతినందిస్తుంది, మృదు వుగా మారుస్తుందని అంటున్నారు . వారానికి కనీసం రెండుసార్లు ఈ నూనెతో తల మర్దన చేసుకుని తలస్నానం చేస్తే.. ఒత్తైన జుట్టు సొంతం చేసు కోవచ్చు.





# విశ్వంభర గ్రాఫిక్స్ హాలీవుడ్‌కు అప్పగింత



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో 'విశ్వంభర' ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమా గ్రాఫిక్స్‌కి సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమా గ్రాఫిక్స్ పనులను హాలీవుడ్‌కి చెందిన వీఎఫ్ఎక్స్ స్టూడియోకి అప్పగించినట్లు తెలుస్తుంది. ఈ హాలీవుడ్ స్టూడియో విశ్వంభర సినిమాకు సాలిడ్ అవుట్ పుట్‌ని అందించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పనులు కంప్లీట్ అయిన అనంతరం సినిమా విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.


# నటనను వదిలేశానంటూ రూమర్లు



అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్ చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.


# వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే




స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్టాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.

# నెగెటివ్ ప్రచారానికి చెక్



మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజునెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్ట్‌లు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని

# ఫౌజీలో మిర్చి జై ని చూడబోతున్నామా?

ప్రభాస్ 'బాహుబలి'కి ముందు చేసిన సినిమాల్లో లుక్ సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండేది. కానీ బాహుబలి, సాహో, రాధేశ్యామ్ ఇలా ఈ మధ్య కాలంలో చేసిన సినిమాల్లో లుక్ విభిన్నంగా ఉంటూ వచ్చింది. కానీ చాలా మంది అభిమానులు ప్రభాస్ వింటేజ్ లుక్‌ను ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా మిర్చి సినిమాలో జై పాత్రలో ప్రభాస్ లుక్‌ను ప్రతి ఒక్క అమ్మాయి ఇష్టపడుతుంది అనడంలో సందేహం లేదు. జై లాంటి అబ్బాయి తమ జీవితంలో ఉండాలని చాలా మంది అమ్మాయిలు కోరుకుంటారు. చాలా మంది అబ్బాయిలు కూడా మనలో ఒకడు జై అన్నట్లుగా ఫీల్ అవుతారు. అలాంటి జై లుక్ లో మళ్లీ ప్రభాస్ ఎప్పుడు కనిపిస్తాడు అంటూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.జై తరహా లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో చేస్తున్న 'రాజాసాబ్' సినిమాలో మాస్ లుక్‌లో కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీ సినిమాలో మాత్రం కాస్త క్లాస్‌గా, వింటేజ్ లుక్‌లో ప్రభాస్ కనిపించబోతున్నాడు అంటూ గత కొన్ని



రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందులో ప్రభాస్‌ను చూస్తూ ఉంటే దశాబ్ద కాలం వెనక్కి వెళ్లినట్లు ఉందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ మిర్చిలో జై పాత్రలో ఎలా కనిపించాడో అలాగే ఈ లుక్‌లో కనిపిస్తున్నాడు అంటూ అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ అంటున్నారు.ఫౌజీ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఆ సినిమా షూటింగ్ సందర్భంగానే ఈ ఫోటో దిగి ఉంటాడని, ఆ ఫోటో కాస్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని అంటున్నారు. ఫౌజీలో ఖచ్చితంగా ఈ లుక్‌తో కనిపిస్తాడని, తద్వారా సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు దర్శకుడు హను రాఘవపూడి అధికారికంగా ప్రకటన చేయడం కానీ, లుక్ రివీల్ చేయడం కానీ చేయడం లేదు. ముందు ముందు ఈ సినిమాను ఓ రేంజ్‌లో ప్రమోట్ చేస్తామని మాత్రం ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో మేకర్స్ ప్రకటించారు.




# రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహాలు జోరుగా వినిపిస్తున్నాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,